క్లుప్తంగా

యాలాల ఎస్‌ఐ-2 బదిలీ

యాలాల: యాలాల పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ-2 మహ్మద్ సర్దార్ బదిలీ అయ్యారు. గత నెల 25న సంగారెడ్డి జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. అయితే వ్యక్తిగత కారణాల వలన సర్దార్‌ను కలెక్టరేట్ కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ఆర్థిక సహాయం

కుల్కచర్ల: కుల్కచర్ల మండలం కామునిపల్లి గ్రామానికి చెందిన చింతకింది ఎల్లయ్య, రాంపూర్ గ్రామానికి చెందిన చాపల ఆలివేలు, తిర్మలాపూర్‌కు చెందిన కావలి చంద్రమ్మలు మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్ స్థానిక నేతలు బాలముకుందం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

దుద్యాల తహసీల్దార్‌గా ఆనంద్‌రావు



బొంరాస్‌పేట: నూతన మండలం దుద్యాలకు మొదటి తహసీల్దారుగా కె. ఆనంద్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌ను గ్రామపెద్దలు, మండల ప్రముఖులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆనంద్‌రావు మాట్లాడారు. మండల రెవెన్యూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

దోమలో పురుషోత్తం



దోమ: కొంతకాలంగా తహసీల్దార్ లేక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 'ఎన్నాళ్లీ నిరీక్షణ?' అనే శీర్షికన మంగళవారం 'సాక్షి'లో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న పురుషోత్తంను దోమకు బదిలీ చేయగా.. ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

మర్పల్లిలో గణేశ్

మర్పల్లి: మర్పల్లి తహసీల్దార్‌గా డి.గణేశ్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన శ్రీధర్ ఇటీవల నల్లగొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో యాదాద్రి జిల్లా వెలిగొండలో పనిచేసిన గణేశ్ ఇక్కడికి వచ్చారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

వికారాబాద్ అర్బన్: మున్సిపల్ పరిధి కొత్తగడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు డాక్టర్ అనంత్ రెడ్డి ఆస్పత్రి యాజమాన్యం (అనంత్ రెడ్డి) స్మారకార్థం ఆయన కుటుంబీకులు నగదు ప్రోత్సాహకం అందజేశారు. దీపిక, సిరిపురం రుచిత, త్రిష, భార్గవి, మౌనిక, సబితలకు కలిపి రూ.20వేలు నగదు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ గిరీష రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు నర్సింహులు, అనంతయ్య, ఉమేష్ ఉన్నారు.

కొడంగల్ రూరల్‌లో..

కొడంగల్ రూరల్: 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు స్వర్గీయ గోపాల్ రెడ్డి తనయులు సంగమేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ఆయన జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకం అందజేశారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కొడంగల్, బొంరాస్‌పేట మండలాల ఎంఈఓ కల్వ కోటి రాంరెడ్డి అధ్యక్షతన కొడంగల్, రుద్రారం, బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలకు చెందిన 15మంది విద్యార్థులకు నగదు అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.5వేలు, ద్వితీయ బహుమతిగా రూ.4వేల చొప్పున మొత్తం 15మందికి రూ. 66వేలు అందజేశారు.

దరఖాస్తుల పరిశీలన



వివరాలు సేకరిస్తున్న ఎంపీఓ యాదయ్య

యాలాల: గృహలక్ష్మి పథకానికి పేర్కంపల్లి, పేర్కంపల్లితండాల నుంచి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను మంగళవారం ఎంపీఓ యాదయ్య సేకరించారు. అర్జీ దారుల సొంత స్థలం, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి వివరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. నిజమైన అర్హులకు సొంతింటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.3లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని పేర్కొన్నారు.

తల్లిదండ్రులకు సన్మానం



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

యాలాల: మండల పరిధి రాస్నం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాలిటెక్నిక్‌లో అర్హత సాధించడంతో వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రియాంక, అఖిల, జశ్వంత్, నవీన్‌లు ఇటీవల నిర్వహించిన పాలిటెక్నిక్ అర్హత పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు వారి పెద్దవారిని ఉప సర్పంచ్ జనార్దన్ రెడ్డి, హెచ్‌ఎం గాజుల వీరేశం, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు సన్మానించారు.



వికారాబాద్ అర్బన్: జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్పీ కోటిరెడ్డి తదితరులు



వికారాబాద్ అర్బన్: జిల్లా కోర్టు ఆవరణలో.. ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్ తదితరులు

మదినిండా.. జాతీయ జెండా

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఊరువాడా త్రివర్ణ పతాకాలతో కళకళలాడింది. వీధులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ఇలా కనుచూపు మేర జాతీయ జెండా రెపరెపలు కనువిందు చేశాయి. సకల జనులు మువ్వన్నెలు చేతబూని దేశ భక్తిని చాటుకున్నారు. భారత్ మాతాకి జైం అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం వారు ప్రసంగించారు. దేశాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసేందుకు నాడు పోరాడిన మహనీయుల త్యాగాలను విస్మరించరాదన్నారు. భరతమాత స్వేచ్ఛా వాయువుల కోసం ప్రాణాలు సైతం తృణప్రాయంగా వదులుకున్న వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. – సాక్షి, నెట్‌వర్క్



కుల్కచర్లలో డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి



తాండూరు రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో గీతాలాపన చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



జాతీయ జెండాతో చిన్నారి



పరిగిలో భారీ తిరంగ ర్యాలీ



పూడూరు: పీఏసీఎస్ ఎదుట జాతీయ జెండా ఎగురవేస్తున్న చైర్మన్ సతీష్‌రెడ్డి తదితరులు



వికారాబాద్ అర్బన్: జిల్లా పరిషత్ కార్యాలయంలో.. జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి తదితరులు



దౌల్తాబాద్: రైతువేదిక వద్ద..



బషీరాబాద్: జీవన్గీలో.. సర్పంచ్ నవనీతారెడ్డి తదితరులు



కొడంగల్ రూరల్: గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు



బంట్వారం: సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ రాంచంద్రారెడ్డి తదితరులు



కొడంగల్: జాతీయ జెండాలతో విద్యార్థుల ర్యాలీ



మోమిన్‌పేట: సైనికుడు యాదయ్య తండ్రి సంగమయ్యను సన్మానిస్తున్న సర్పంచ్ అంతమ్మ



పరిగి: బొంపల్లిలో విద్యార్థుల నృత్యం



ధారూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి తదితరులు



బొంరాస్‌పేట: ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ర్యాలీ



మర్పల్లి: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ గణేశ్



యాలాల: పగిడియాల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన

జెండా ఆవిష్కరణలో రసాభాస

తాండూరు టౌన్: పాత తాండూరు అంబేడ్కర్ పార్కులో జాతీయ జెండా ఎగురవేత విషయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ దీప భర్త నర్సింహులు, నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే జెండా ఎగురేస్తారని, నువ్వు ఎగురేయరాదని స్వప్నను నర్సింహులు నిలువరించారు. దీంతో ఆ మాట చెప్పడానికి నువ్వెవరంటే నువ్వెవరని ఎమ్మెల్యే ఎదుటే వాగ్వివాదం చేసుకున్నారు. చివరికి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎగురేస్తారని చైర్‌పర్సన్ చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

బహుమతి ప్రకటనలో గందరగోళం

పంద్రాగస్టు సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థుల గౌరవవందనాన్ని ఎమ్మెల్యే స్వీకరించారు. అనంతరం మార్చ్‌ఫాస్ట్‌లో ప్రథమ బహుమతి శ్రీనేతాజీ స్కూల్‌కు, ద్వితీయ బహుమతి కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌కు, తృతీయ బహుమతి విశ్వవేద పాఠశాలలకు అందజేశారు. అయితే బహుమతి ప్రకటన జాబితాలో కృష్ణవేణి కాన్సెప్ట్‌కు ప్రథమ బహుమతి అని రాసి ఉండగా, ద్వితీయ బహుమతి అందజేయడంతో అక్కడే ఉన్న పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసింది. బహుమతి ప్రకటన విషయంలో వివాదం తలెత్తకుండా ఓ కమిటీని ఏర్పాటు చేయకపోవడంతో మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌కు మొదటి బహుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే చెప్పడం విశేషం.

డ్రైవర్లకు లైసెన్సులు..

'రోహితన్న కార్మిక చేయూత'లో భాగంగా పలువురు డ్రైవర్లకు సొంత ఖర్చులతో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి డ్రైవింగ్ లైసెన్సులు అందజేశారు. అలాగే పలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు బీమా పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్మిక విభాగం కన్వీనర్ గోపాల్ పాల్గొన్నారు.

రైతన్నకు నిజమైన స్వాతంత్ర్యం

బొంరాస్‌పేట: రాష్ట్రంలో రైతులకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని మాజీ వైస్‌ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అన్నారు. పంద్రాగస్టు ముందురోజు రాత్రి సీఎం కేసీఆర్ రుణమాఫీపై స్పష్టతనిస్తూ.. ఆ నిధులను బ్యాంకులకు విడుదల చేయడం హర్షణీయమని చెప్పారు. ఈ సందర్భంగా మంగళవారం రేగడిమైలారం, చౌదర్‌పల్లి, ఏర్పుమళ్ల తదితర గ్రామాల్లో సంబురాలు జరుపుకొన్నారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు

తాండూరు రూరల్: ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని రూరల్ సీఐ రాంబాబు మంగళవారం పేర్కొన్నారు. సోమవారం తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ శివారులో జేసీబీ సహాయంతో రైల్వేట్రాక్ తొలగించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి కార్యకలపాలు చేపడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇరువురి ఫిర్యాదు మేరకు రైతులతో పాటు కాంట్రాక్టర్, కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అయితే రైల్వేట్రాక్‌ను జేసీబీతో తొలగించడంపై పోలీసులు ఇదేమి పెద్ద క్రైం కాదని, ఇరువురు ఒప్పందం చేసుకున్నారని పేర్కొన్నారు. ఏది ఏమైనా శాంతి భద్రతలకు బంగం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఇదే విషయమై కరన్‌కోట్ ఎస్‌ఐ మధుసూదన్‌రెడ్డిని వివరణ కోరేందుకు యత్నించగా.. ఆయన స్పందించలేదు. సీఐకి ఫోన్ చేయగా పై విషయాలు వెల్లడించారు.

ఏఎన్‌ఎంల నిరవధిక సమ్మె



సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు

అనంతగిరి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెకండ్ ఏఎన్‌ఎంలు మంగళవారం నుంచి నిరవధిక సమ్మెకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట సమ్మెచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మాట్లాడారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థ లేకుండా పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. ఏఎన్‌ఎం యూనియన్ నాయకులు లలిత, పాపమ్మ, సుహాసిని, భాగ్యలక్ష్మి, స్రవంతి, నిహారిక, సంతోష, రోజా, సువర్ణ, స్వరూప, జయ, సుకన్య, మంజుల ఉన్నారు.

వన్య ప్రాణుల రక్షణ అందరి బాధ్యత

కొడంగల్: వన్య ప్రాణులు అంతరించి పోతున్నాయని, వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ ప్రగతి వనంలో ఫల వృక్షాలను నాటారు. డాక్టర్ సుధాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'టాప్ గ్రో కల్పతరువు' అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా భవిష్యత్‌లో జంతువులకు ఆహారం కొరత రాకుండా ఉండేందుకే ఫల వృక్షాలను నాటినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా, డీడీఎస్ జిల్లా అధ్యక్షుడు జయతీర్థాచారీ, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి



మొక్కలు నాటుతున్న విజయలక్ష్మి, విద్యార్థులు

తాండూరు టౌన్: ఎంపీ జోగినిపల్లి గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా పట్టణ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కొత్రిక విజయలక్ష్మి మంగళవారం స్థానిక శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో మొక్కలు నాటారు. తన భర్త వెంకటయ్య జ్ఞాపకార్థం వారు నాటిన మొక్కకు యేటా జయంతి వేడుకలు నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఎంపీ సంతోష్ కుమార్.. ఇటీవల ఆమెకు సన్మానం చేసిన విషయం విధితమే. దీనిలో భాగంగా గ్రీన్ ఇండియా చాలెంజ్‌ను స్వీకరించి మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆయన కోరారు. దీంతో ఆమె పంద్రాగస్టును పురస్కరించుకుని పాఠశాలలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నీరజ, సోషల్ వర్కర్ వెంకట్, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు మల్లేశం, అనంతరెడ్డి, ప్రధానాచార్యులు విజయలక్ష్మి, సిద్ధిలింగం, బస్వరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకులకు గౌరవం

ప్రశంసాపత్రాలు అందుకున్న ఉద్యోగులు

ఉత్తమ సేవకులకు గౌరవం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన పలువురు.. మంగళవారం కలెక్టర్ నారాయణరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి, తదితర శాఖల ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకున్నారు. – సాక్షి, నెట్‌వర్క్



కొడంగల్ రూరల్: సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న విద్యుత్ శాఖ సూపరింటెండెంట్



కొడంగల్: ప్రశంసాపత్రం అందుకుంటున్న మున్సిపల్ శానిటేషన్ సూపర్‌వైజర్ సలాఉద్దీన్



హెడ్‌కానిస్టేబుల్ శివరాములుగౌడ్



మర్పల్లి: సూపరింటెండెంట్ కృష్ణరావు



మర్పల్లి: ఏపీఎం పోచయ్య



మర్పల్లి: కరాటే మాస్టర్ సంగన్న



దోమ: జీపీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి



అనంతగిరి: ఎంపీఓ నాగరాజు



వికారాబాద్ సీఐ శ్రీను



మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేశ్



తాండూరు టౌన్: ప్రిన్సిపల్ ఫాతిమా



ఆర్‌అండ్‌బి శాఖ అటెండర్ అబ్దుల్లా